సేవాగుణాన్ని అలవరుచుకోవాలి

భద్రాచలం, జూలై 31: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవరుచుకోవాలని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం యాచకులు, పేదలకు అన్నదానం నిర్వహించారు. గాదె మాధవరెడ్డి, కొప్పుల మురళి, శ్రీనివాస్, సుధీర్, పండు, జీవన్ పాల్గొన్నారు.

ఉద్యోగంలో బదిలీ సర్వసాధారణం

గుండాల, జూలై 31: విధి నిర్వహణలో బదిలీలు సర్వ సాధారణమని, పని చేసిన చోటనే మంచి గుర్తింపు ఉంటుందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనీష్ రెడ్డి, డాక్టర్ మురళికృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బదిలీపై వెళ్తున్న సీహెచ్‌వో శ్రీహరి, హెచ్‌వీ పద్మ, నర్సింగ్ ఆఫీసర్ స్వప్నను ఆసుపత్రి సిబ్బంది సన్మానించారు.

బైరి శ్యాం సేవలు అభినందనీయం

మణుగూరు టౌన్, జూలై 31: ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు బైరి శ్యాం సేవలు అభినందనీయమని ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్ అన్నారు. బుధవారం పదవీ విరమణ సందర్భంగా పీవీ కాలనీలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు బైరిశ్యాం దంపతులను ఘనంగా సత్కరించారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగస్తులకు సన్మానం

పినపాక, జూలై 31: మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో బదిలీపై వెళ్తున్న హెచ్‌వీ వీరస్వామి, నర్సింగ్ ఆఫీసర్ జయ, పీహెచ్‌ఎన్ సుగుణ, పీఎంవో సంజీవ్ రావు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, ఎల్‌డీ కంప్యూటర్ విక్రమ్, ఆఫీస్ సమార్డినెంట్ ఖాజా ముహిద్దీన్‌ను డాక్టర్ దుర్గా భవాని అధ్వర్యంలో సిబ్బంది వారి సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

సారపాక, జూలై 31: మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ఎంపీడీవో కార్యాలయంలో గురువారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జమలారెడ్డి బుధవారం తెలిపారు. అర్హులైన దివ్యాంగులందరూ బస్‌పాస్ మేళాలో పాల్గొని బస్‌పాస్‌లు 50 శాతం రాయితీతో రాష్ట్రమంతటా ప్రయాణ సౌకర్యం పొందాలని కోరారు.

యాచకులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

బూర్గంపహాడ్, జూలై 31: భద్రాచలంలో చేతన మీసేవా నిర్వాహకులు భూక్యా రంజిత్‌నాయక్ జన్మదినం సందర్భంగా మిత్రబృందం బుధవారం యాచకులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మి, గురజాల వెంకటేశ్వర్లు, ఆసన్ మిథేన్ పాల్గొన్నారు.

విశ్రాంత ఎస్సైలకు ఎస్పీ సన్మానం

కొత్తగూడెం క్రైం, జూలై 31: పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంపాటు సేవలందించి, ఉద్యోగం విరమించిన ఇద్దరు ఎస్సైలను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు బుధవారం తన కార్యాలయంలో సత్కరించారు. జిల్లా షీ టీమ్ ఎస్సై వాసికర్ల శ్రీనివాస్‌రావు, త్రీ టౌన్ ఎస్సై ఖాజా నసీరుద్దీన్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ శంఖ్వార్, కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, షీ టీమ్ ఎస్సై రమాదేవి, పీఆర్‌వో దాములూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

విశ్రాంత అధికారులకు సన్మానం

అశ్వారావుపేట టౌన్, జూలై 31: ఎంపీడీవో జి శ్రీనివాసరావు, ఆర్ అండ్‌బీ ఏఈ కృష్ణార్జునరావు ఉద్యోగ విరమణ సందర్భంగా వారిని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సీఈవో చంద్రశేఖర్ సన్మానించి వీడ్కోలు పలికారు. స్థానిక గిరిజన భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, దమ్మపేట జడ్పీటీసీ సభ్యుడు పైడి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జూలై 31: ఉద్యోగం విరమించిన సింగరేణి సివిల్ విభాగం అధికారి ఎస్.శేషుకుమార్ దంపతులను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ బుధవారం తన కార్యాలయంలో సన్మానించారు. అధికారులు మల్లారపు మల్లయ్య, గిరిధర్‌రావు, జీవీ మోహన్‌రావు, రవికుమార్, నర్సింహరాజు, ధనుంజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం సింగరేణి, జూలై 31: సింగరేణిలోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు గురవయ్య, జేవీఎల్ గణపతి, జగన్‌మోహన్‌రావు బుధవారం ఉద్యోగం విరమించారు. వీరిని డైరెక్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అధికారులు ఎస్‌డీ సుభాని, జక్కం రమేష్, రవికుమార్, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామవరం, జూలై 31: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం ఉద్యోగ విరమణ చేసిన వీటీసీ మేనేజర్ శర్మను గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ తదితరులు సన్మానించారు. అధికారులు, యూనియన్ నాయకులు ఈశ్వరయ్య, శ్రీకాంత్, అజయ్‌కుమార్, గట్టయ్య, హుమాయూన్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు డెమోతో ఎన్డీఆర్ఎఫ్ అవగాహన

సారపాక, జూలై 31: గోదావరి పరీవాహక ప్రాంతం కావడంతో ప్రజలు, విద్యార్థులు వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ముజాహిద్, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు అన్నారు. బుధవారం ఐటీసీ బీపీఎల్ స్కూల్‌లో కళాభారతిలో విద్యార్థులకు వరదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్డీఆర్ఎఫ్ బృందం విద్యార్థులకు వరదలు వస్తే ఎలా రక్షణ పొందాలి తదితరల విషయాలపై డెమో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం తహసీల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వరదలు వస్తే ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రతాప్, బృందం సభ్యులు, గ్రీన్‌కాప్స్ హెడ్ నవీన్‌కుమార్, కో-ఆర్డినేటర్ సుమ, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, ఈవో కంది మహేష్, ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్య పాల్గొన్నారు.

డెమో ద్వారా అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్

భద్రాచలం, జూలై31: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజనసంక్షేమ గురుకుల జూనియన్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు స్థానిక గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో మూడవ విడత స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని గురుకుల ఆర్సీ నాగార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం పట్టణంలోని గిరిజన జూనియర్ కళాశాలలో ఐటీడీఏ పీఓ బీ రాహుల్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని గురుకుల కళాశాల ఎస్ఓఈ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పాఠదర్శకంగా స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. బాలికలకు మొత్తం 72సీట్లకు గానూ ప్రవేశాలకు 10సీట్లు, అలాగే బాలురకు 286సీట్లకు గానూ 7సీట్లు ఈ కౌన్సిలింగ్‌లో భర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రిన్సిపల్ జాన్ నాయక్, భద్రాచలం సీఈఓ ప్రిన్సిపల్ పద్మావతి, సింగరేణి ప్రిన్సిపల్ హరికృష్ణ, తిరుమలాయపాలెం ప్రిన్సిపల్ భాస్కరరావు, మణుగూరు ప్రిన్సిపల్ రాణిచ కేఎస్‌డీ సైట్ ప్రిన్సిపల్ రమేష్, కృష్ణసాగర్ ప్రిన్సిపల్ రాజారాం, వివిధ కళాశాలల అధ్యాపులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న గురుకుల ఆర్సీవో నాగార్జునరావు

హరిత వనాలను పరిశీలించిన కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్

లక్ష్మీదేవిపల్లి, జూలై 31: వన మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన హరిత వనాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం పరిశీలించారు. మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీ మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని, మరుగుదొడ్లను పరిశీలించారు. రేగళ్ల, బావోజీతండాల్లో హరిత వనాలను పరిశీలించారు. మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్‌ను సందర్శించారు. అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం

సారపాక, జూలై 31: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని ముసలిమడుగు సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. బుధవారం సారపాక విజయనగరం కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు బి.విజయ, వి.నాగమణి, బి.తార, భూక్యా రచన, రమాదేవి, ఈశ్వరి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చట్టాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన

చండ్రుగొండ, జూలై 31: కొత్త చట్టాలు, మాదక ద్రవ్యాలపై స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై జి స్వప్న బుధవారం అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

దమ్మపేట, జూలై 31 : ఆర్లపెంట ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థి తోలెం అరుణ్ మృతికి ఉపాధ్యాయురాలి నిర్లక్ష్యమే కారణమని పలు నివేదికల ఆధారంగా డీఈవో వెంకటేశ్వరాచారి ఆమెను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం వరుణ్ సీతారామ కాల్వలో పడి మృతిచెందిన విషయం విదితమే. దీనికి కారణం ఉపాధ్యాయురాలు వీసం సంధ్యారాణి నిర్లక్ష్యమేనని సోషల్ మీడియా, ఎంఈవో నివేదికల ఆధారంగా ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అనుమతులు లేని ఆస్పత్రి సీజ్

కొత్తగూడెం టౌన్, జూలై 31: పట్టణంలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులను డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అమృతదీప ఆర్థోపెడిక్ ఆస్పత్రిని సీజ్ చేశారు. పీవోఎన్‌సీడీ డాక్టర్ మధురం, డిప్యూటీ డెమో పైజ్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇన్‌స్పైర్ మనాక్ శిక్షణ

కొత్తగూడెం టౌన్, జూలై 31: ఇన్‌స్పైర్ మనాక్‌పై యూపీఎస్, హైస్కూల్ సైన్స్, గణితం ఉపాధ్యాయులకు డివిజన్లవారీగా శిక్షణ కార్యక్రమాన్ని ఆగస్టు 1 నుంచి నిర్వహించనున్నట్లు డీఈవో వెంకటేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాల్గొనాలని పేర్కొన్నారు. అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల నుంచి ఐదుగురు విద్యార్థులతో రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయని పాఠశాలలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లెందు ఏరియాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఒక పూట మాత్రమే శిక్షణ ఉంటుందని తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

అశ్వారావుపేట టౌన్, జూలై 31: స్థానిక మహాత్మ జ్యోతీరావు పూలే బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వినాయకపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాందాస్ బుధవారం వైద్య పరీక్షలు చేశారు. ఆరు గురు జ్వరంతో బాధపడుతున్నట్లుగా గుర్తించి చికిత్స అందించారు. హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, స్టాఫ్ నర్స్ పావని, ఏఎన్‌ఎం సుజాత, ప్రిన్సిపాల్ రేణుకారాణి పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జూలై 31: మండలంలోని మర్రిగూడెం గ్రామంలో బుధవారం వైద్య శిబిరాన్ని కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

పాల్వంచ, జూలై 31: వ్యవసాయ రంగాన్ని కేంద్రం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ రైతు సంఘం నాయకులు విమర్శించారు. దీనిని నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతులను బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో దహనం చేశారు. వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, శనిగరపు శ్రీనివాస్, బానోత్ రంజిత్, భూక్యా విజయ్, బదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జూలై 31: కేంద్ర బడ్జెట్ ప్రతులను ఏఐకేఎంఎస్ నాయకులు బుధవారం దహనం చేశారు. ఇల్లెందు పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బట్టు ప్రసాద్, మోకాళ్ళ రమేష్, బంధం నాగయ్య, పాయం వెంకటేశ్వర్లు, మల్యాల వెంకటేశ్వర్లు, ఎట్టి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కూలింగ్ టవర్ల కూల్చివేత వాయిదా

పాల్వంచ, జూలై 31: కేటీపీఎస్ ఓఅండ్ఎం కర్మాగారంలో కూలింగ్ టవర్ల కూల్చివేత మళ్లీ వాయిదా పడింది. వీటిని సోమవారం నాటికి కూల్చివేయనున్నట్లు అధికారులు తెలిపారు. వాస్తవంగా వీటిని బుధవారమే కూల్చివేయాల్సి ఉంది. కేటీపీఎస్ ఐదో దశ నుంచి గ్రిడ్‌కు వెళ్లే హైటెన్షన్ వైర్లు ఉండడంతో ఏదేని ప్రమాదం జరుగుతుందేమోనన్న భయంతో కూల్చివేతను వాయిదా వేసినట్లు సమాచారం. టవర్లను కూల్చివేసేందుకు స్పెషల్ ఎక్స్‌ప్లోజివ్స్ బిగించారు.

కిన్నెరసాని నుంచి నీటి విడుదల

పాల్వంచ రూరల్, జూలై 31: కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి బుధవారం రాత్రి 5,000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి బుధవారం మధ్యాహ్నం నుంచి 2,000 క్యూసెక్కుల నీరు చేరసాగింది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులు. బుధవారం సాయంత్రానికి 403 అడుగులకు చేరింది. డ్యామ్‌సైట్ అధికారులు ఒక గేటు ద్వారా 5,000 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

కేటీఆర్‌కు వినతిపత్రం

ఇల్లెందు రూరల్, జూలై 31: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ నాయకులు షేక్ యాకూబ్‌షావలి, తోకల రమేష్ బుధవారం హైదరాబాద్‌లో అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌కు, అధికార పక్ష నాయకులకు వినతిపత్రాలు సమర్పించారు. వేతనాలను పెంచేలా కృషి చేయాలని కోరారు.

కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న యాకూబ్‌షావలి

వైభవంగా రామయ్యకు కల్యాణం

భద్రాచలం, జూలై 31: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో బుధవారం స్వామివారికి అర్చకులు నిత్య కల్యాణం ఘట్టాన్ని వైభవంగా జరిపారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలు చేశారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న వారికి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

ఏరియా ఆసుపత్రిలో రొట్టెలు, పండ్లు పంపిణీ

బూర్గంపహాడ్, జూలై 31: భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సారపాక ఐటీసీ అనుబంధ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర ఆధ్వర్యంలో బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణతో కలిసి రోగులకు రొట్టెలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. డీవీఎం.నాయుడు, సాయిరామ్, విజయ్‌కుమార్, అమృతసింధు, శివరామకృష్ణన్, శశిధర్, మురళి, విశ్వనాథం, వీర్రాజు, యాకూబ్ పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి

ఆళ్ళపల్లి, జూలై 31: ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ మండల పరిధిలోని బోడాయికుంట గ్రామస్తులు బుధవారం గ్రామంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పనలు చేసి రెండు నెలలు దాటినా నేటికీ బిల్లులు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి బిల్లులు చెల్లించాలని కోరారు.

మీ సేవలు మండలానికి అవసరం

ఆళ్ళపల్లి, జూలై 31: మండలంలోని బోడాయికుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా వచ్చిన టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా రాందాస్ సేవలు మండలానికి చాలా అవసరమని టీఎస్‌టీటీఎఫ్ మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. బుధవారం ఆయన సంఘం సభ్యులతో కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం.బాబులాల్, ఎస్‌సీఆర్‌పీ రవీందర్, పాతూరు హెచ్ఎం అశోక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్

బూర్గంపహాడ్, జూలై 31: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి బుధవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో ఆర్సీవో నాగార్జునరావు మూడో విడత స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించారు. జాన్ నాయక్, పద్మావతి, హరికృష్ణ, భాస్కరరావు, రాణి, రమేష్, రాజారాం, లెక్చరర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో సిబ్బందిని నియమించాలి

బూర్గంపహాడ్, జూలై 31: భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్షలో సీపీఎం నాయకులకు సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, రోటరీక్లబ్ కార్యదర్శి విద్యాసాగర్, ట్రెజరర్ శ్రీనివాస్‌లు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

గొమ్ముగూడెంలో వైద్యశిబిరం

చర్ల, జూలై 31: సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలోని గొమ్ముగూడెంలో వైద్యబృందం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 50 మందికి డాక్టర్ దివ్యనయన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.

శాకాంబరి అలంకారంలో అమ్మవారు

దుమ్ముగూడెం, జూలై 31: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని దాసాంజనేయస్వామి ఆలయంలోని కనకదుర్గమ్మ ఆలయంలో కొలువైన అమ్మవారిని అర్చకులు ఆషాఢమాసం ఏకాదశి సందర్భంగా శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. అమ్మవారిని తహసీల్దార్ మణిధర్ దర్శించుకున్నారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా జోగారావు

దుమ్ముగూడెం, జూలై 31: మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన సోయం జోగారావు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ అందుకున్నారు. సికింద్రాబాద్‌లో నెలరోజుల పాటు ఆన్‌లైన్‌లో వ్యక్తిత్వ వికాస తరగతులు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై తదితర అంశాలపై శిక్షణ పూర్తి చేసుకున్నాడు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు, ట్రైనర్ సినీ యాక్టర్ కెవి.ప్రదీప్ చేతులమీదుగా సర్టిఫికెట్, నగదు బహుమతి అందుకున్నారు.

ఏరియాలో 106 శాతం బొగ్గు ఉత్పత్తి

మణుగూరు టౌన్, జూలై 31: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో 106శాతం బొగ్గు ఉత్పత్తి చేశామని, జూలై నెలలో 896 మి.మీటర్ల వర్ష పాతం నమోదవడం వల్ల 54 శాతం మాత్రమే ఓబీ వెలికితీత జరిగిందని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. బుధవారం జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్ష ప్రభావం చూపుతున్నప్పటికీ కార్మికులు అధికారులు సమిష్టి కృషితో లక్ష్యాలను అధిగమిస్తామని తెలిపారు. శ్యాంసుందర్, లక్ష్మీపతిగౌడ్, అనురాధ, వెంకట్రావ్, మేరి కుమారి, శ్రీనివాస చారి ఉన్నారు.

ప్రాణం తీసిన పాము

టేకులపల్లి, జూలై 31: మంచంపై నిద్రపోతున్న మహిళను పాము కాటేసి చంపింది. మండలంలోని గంగారం పంచాయతీ సంపత్‌నగర్ గ్రామస్తురాలు మలికంటి అమృతమ్మ(55), ఆమె భర్త వెంకన్న కలిసి గమ గ్రామంలో హోటల్ నడుపుతున్నారు. మూడు రోజుల నుంచి వారి ఇంటి సమీపంలో తాచుపాము తిరుగుతున్నా కూడా వారు పట్టించుకోలేదు. మంగళవారం రాత్రి 9.30 గంటల సమయంలో మంచంపై పడుకున్న అమృతమ్మను పాము కాటేసింది. దీనిని గ్రహించిన భర్త వెంకన్న, వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూనే అదే రోజు అర్ధరాత్రి 12.00 గంటలకు ప్రాణం విడిచింది. ఈ దంపతులకు వివాహితులైన ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

అమృతమ్మ (ఫైల్)

పాము, తేలుకాటు మందుల్లేవు

మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాలైన గంగారం, సంపత్‌నగర్, బర్లగూడెం, కొప్పురాయి, లచ్చగూడెం తదితర గ్రామాల సమీపంలోగల ఆరోగ్య ఉప కేంద్రంలో పాము/తేలుకాటుకు మందులు లేవు. ఈ గ్రామాల నుంచి ఎవరికైనా పాముగానీ, తేలుగానీ కాటు వేస్తే 18 కిలోమీటర్ల దూరంలోగల సులానగర్ పీహెచ్‌సీకిగానీ, 25 కిలోమీటర్ల దూరంలోగల కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికిగానీ వెళ్లాలి. ''అంత దూరం వెళ్లేసరికి ప్రాణం ఉంటుందో లేదో చెప్పలేం. స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలోనే మందులను ఉంచితే తక్షణ వైద్య సాయం అందుతుంది. ప్రాణాలు నిలుస్తాయి'' అని, ఈ మారుమూల గ్రామాల ప్రజలు అంటున్నారు.

బొగ్గు టిప్పర్ బోల్తా

టేకులపల్లి, జూలై 31: బొగ్గు టిప్పర్ బోల్తా పడింది. కోయగూడెం ఉపరితల గని నుంచి రుద్రంపూర్‌కు బొగ్గు లోడుతో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అతి వేగంగా వెళ్తున్న టిప్పర్, సులానగర్-రాజుతండా గ్రామాల మధ్యలో అదుపుతప్పి, రోడ్డు పక్కనున్న విద్యుత్ స్థంభాన్ని ఢీకొని బోల్తా పడింది. బొగ్గు నేలపాలైంది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

టేకులపల్లి, జూలై 31: ఆటో బోల్తాపడిన ప్రమాదంలో ఏడుగురికి గాయాలయ్యాయి. ఏడుగురు ప్రయాణికులు ఆటోలో బోడు నుంచి టేకులపల్లికి బుధవారం వెళ్తున్నారు. లాక్యతండా సమీపంలో రోడ్డు పైకి ఆవులు ఆకస్మికంగా అడ్డొచ్చాయి. ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ముగ్గురికి తీవ్రంగా, నలుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి.

11,962 కేజీల బెల్లం సీజ్

150 కేజీల స్పటిక కూడా.. 40 లీటర్ల నాటు సారా స్వాధీనం

కొత్తగూడెం క్రైం, జూలై 31: నాటు సారా తయారీకి వినియోగించే బెల్లం, స్పటికతోపాటు నాటు సారాను ఆబ్కారీ అధికారులు బుధవారం పట్టుకున్నారు. జిల్లా ఆబ్కారీ అధికారి ఎస్.జానయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపిన వివరాలు..

ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో..

కొత్తగూడెం నుంచి టేకులపల్లికి లారీలో బెల్లం లోడ్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ రావు, ఎస్సై అక్కారావు, సిబ్బంది కలిసి ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఓ లారీలో రూ.5లక్షల విలువైన 8,912 కేజీల బెల్లం, 150 కేజీల స్పటికతోపాటు 40 లీటర్ల నాటు సారా స్వాధీనపర్చుకున్నారు. వీటిని రవాణా చేస్తున్న జరుపు బాబుతోపాటు లారీలో ఉన్న ముగ్గురిపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

అశ్వారావుపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో..

గంగారెడ్డిగూడెం నుంచి అశ్వారావుపేట మీదుగా కుక్కునూరుకు బెల్లం తరలిస్తున్నారన్న సమాచారంతో అశ్వారావుపేట ఎక్సైజ్ సీఐ వేమ రాజశేఖర్, ఎస్సై రాజేశ్వర్‌రావు, సిబ్బంది కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. అశ్వారావుపేట వద్ద బెల్లం లోడుతో వెళుతున్న లారీని అడ్డుకున్నారు. 3,050 కేజీల బెల్లం స్వాధీనపర్చుకున